పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం.ప్ర)
MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREAS
Department of Municipal Administration & Urban Development, GoAP

నుండి,
శ్రీ.పి.చిన్న తాతయ్య
మిషన్ డైరెక్టర్,
మెప్మా, గుంటూరు.

వరకు,
అన్ని జిల్లాల పథక సంచాలకులుకు.

**సర్క్యులర్ నెంబర్. 235380/D1/IB/APTIDCO/HAL/2017-18, తేది:03-04-2018.**

అమ్మా / అయ్యా,

విషయము: మెప్మా – పట్టణ ప్రాంతాలలో అర్హులైన పేదలకు శాశ్వత గృహ నిర్మాణ – లబ్ధిదారులుకు పాన్ కార్డు ఇప్పించుట మరియు బ్యాంకు లోన్ డాక్యుమెంటేషన్లో హౌసింగ్ రిసోర్స్ పర్సన్ ద్వార అర్హులైన లబ్ధిదారులకు బ్యాంకు లోన్ సౌలభ్యపరుచుట - గురుంచి.

సూచిక: - ఆ.ప్ర.మెప్మా మరియు ఆ.ప్ర.టిడ్కో సమన్వయ సమావేశం తేది: 29-03-2018, స్థలము: APTIDCO, 1st Floor, విజయవాడ.

***

ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి గారి అద్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన - N.T.R – నగర్ పథకం లో బాగంగా పట్టణాలలో నివసిస్తూ గృహ వసతి లేని ప్రతీ పేదవానికి, అతి తక్కువ ధరకే శాశ్వత గృహ వసతి కల్పించాలనే ఉద్దేశ్యంతో పట్టణ నివాస సముదాయం మరియు మౌలిక సదుపాయాలు అబివృద్ధి సంస్థ ద్వార ప్రణాళిక రూపొందించడం జరిగింది.

అందులో భాగంగా పై సూచికలో పేర్కొన్న విధంగా మునిసిపల్ కమీషనర్లు లబ్ధిదారుల వివరాలను జిల్లాల పథక సంచాలకులకు,మెప్మా వారికీ అందజేయడం జరిగింది. కావున అట్టి వివరాలను పరిశీలించి పిదప అట్టి పట్టికలో ఉన్న లబ్ధిదారులుకు పాన్ కార్డు తీసుకునే విదముగా ఫెసిలిటేషన్ చేయాలి మరియు అట్టి లబ్ధిదారులుకు బ్యాంకు లింకేజి డాక్యుమెంటేషన్ పూర్తి చేసి సంభందిత బ్యాంకులకు సమర్పించగలరు. ఈ క్రమములో మనము గుర్తించిన హౌసింగ్ రిసోర్స్ పర్సన్స్ ద్వార గానీ లేదా సాధికార మిత్రల ద్వారా కానీ ఈ పనిని త్వరగా పూర్తి చేయవలసిఉంది మరియు వారి వివరాలను మెప్మా వెబ్ సైట్ పొందుపరిచబడిన స్క్రీన్ నందు కూడా రోజు వారిగా అప్ డేట్ చేయవలెను .

అంతేకాకుండా అన్ని జిల్లాల పథక సంచాలకులు మీమీ సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చి ఈ కార్యక్రమాన్ని పైన తెలుపబడిన ప్రణాళిక ప్రకారం పుర్తి చేయవలసినదిగా ఆదేశించడమైనది.

మిషన్ డైరెక్టర్,
మెప్మా, ఆ. ప్ర
3.4.2018

మేనేజింగ్ డైరెక్టర్, ఆ.ప్ర, టిడ్కో, వారికి తగు సమచారం నిమితం.